తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ ఆదివారం 27 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 5



# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజావారధి/మోత్కూరు

గర్భిణిలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని అంగన్వాడి 1, 2 సెంటర్లలో శనివారం పోషణ మాసోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పిల్లల్లో శారీరక ఎదుగుదల ఎంతో బాగుంటుందన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలతో పాటు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కొంపెల్లి లలిత, బద్దం విజయ లక్ష్మి, ఐసిడిఎస్ సిబ్బంది ఆశం, ఆశావర్కర్లు స్వప్న, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి



ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కూరెళ్ల శ్రీరాములు, మున్సిపాలిటీ అధ్యక్షుడు బద్దం నాగార్జున రెడ్డి, పాలడుగు సర్పంచ్ అంతటి భగవంత్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మినర్సింహారెడ్డి, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, గనగాని నర్సింహ, మండల, పట్టణ మహిళా అధ్యక్షులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, నాయకులు అవిశెట్టి స్వామి, దేరవపల్లి రంగారెడ్డి, కల్లెం నర్సింహ, అర్ద ప్రతాప్ రెడ్డి, పల్లపు సమ్మయ్య, జంగ వెంకటనర్సు, కందుకూరి మురళి, కురిమేటి విక్రమ్, రాచకొండ రమేష్, గడ్డం రమేష్, కొంతం మహేందర్ రెడ్డి, ఆలకుంట్ల నర్సింహ, బందెల రవి, సురేష్, అశోక్ రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలి

## పథకం అమలు చేయాలని అక్టోబర్ 5న బైక్ ర్యాలీ



ప్రజావారధి/మోత్కూరు

దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ల రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 5న నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలన్న డిమాండ్‌తో అక్టోబర్ 5న అడ్డగూడూరు నుంచి భువనగిరి జిల్లా కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నామని, బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీల అసైన్డ్ భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఎస్సీల కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని, అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితుల ఉపాధి కోసం రూ.12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మోత్కూరు మండల కన్వీనర్ కూరెళ్ల సైదులు మాదిగ, మండల యువసేన అధ్యక్షుడు పల్లె నవీన్, కూరెళ్ళ వెంకటేశ్, మెంట స్వామి, ఆదిమళ్ల కిరణ్, కూరెళ్ల సాయికుమార్, వస్తుప్పల సాయి, బైరపాక నాగరాజు, సంగి స్వామి, కొంపల్లి వెంకట్, నార్కట్‌పల్లి సోమయ్య, కూరెళ్ల మత్స్యగిరి, ఇటికాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం




ప్రజావారధి/శాలిగౌరారం

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ నకిరేకల్ బార్ అసోసియేషన్ సభ్యుడు చలకాని వెంకన్న యాదవ్‌ను నకిరేకల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల యువ న్యాయవాదులు బల్లెం ఉదయ్ కుమార్, వేముల సందీప్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
ఆదివారం
జనరల్ న్యూస్
27 - 09 - 2026


# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్



ప్రజావారధి/శాలిగౌరారం
కేంద్ర ఎన్నికల సంఘంలో ఏకపక్ష నిర్ణయాలతో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా ఉన్న జ్ఞానేష్ కుమార్ ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లను కాదని ఏకపక్ష నిర్ణయాలతో ఒక పార్టీకి ఏజెంట్ గా మారారని ఆరోపించారు. ఆయన ఏకపక్ష నిర్ణయాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సర్ పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయన్నారు. ఇవేవీ పట్టించుకోకుండా వ్యవహరించడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. ఫారం 6లో మార్పులు, ఓటర్ల జాబితా డేటా కేంద్రీకరణపై ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లు 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినా ఏకపక్షంగా నిర్ణయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల వ్యవస్థపైన చిత్తశుద్ధి ఉంటే జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఓటును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్‌పై బాధ్యత ఉందని, ఓటర్లంతా అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా కీలకమన్నారు. అలాంటి ఓటును అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ప్రజావారధి/శాలిగౌరారం
శాలిగౌరారం మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సర్పంచ్ శేఖర్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, రజక సంఘ అధ్యక్షుడు బాసాని వెంకన్న, అక్కేనపల్లి శ్రీరాములు, తాందారి నాగయ్య, తాందారి సత్తయ్య, అనుముల శ్రీను, తాందారి సోమేశ్, తాందారి సతీష్, తాందారి శ్రీవాణి-వెంకటేష్, అరవింద్, నరేష్, గోవర్ధన్, హరీష్, అక్కేనపల్లి లింగయ్య, శంకరయ్య, శంకర్, నాగరాజు, సట్టు వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
27 - 09 - 2026

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దు

**ప్రజావారధి/శాలిగౌరారం**

భావి భారత పౌరులుగా ఎదిగే నేటి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని శాలిగౌరారం ఏఎస్ఐ బొల్లెద్దు వెంకటయ్య కోరారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌లో శనివారం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, చట్టపరమైన చిక్కులు, భవిష్యత్‌పై పడే ప్రతికూల ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో




కష్టపడి చదివిస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వర రావు, పోలీస్ సిబ్బంది సైదులు, లింగయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

**ప్రజావారధి/శాలిగౌరారం**

సోషల్ మీడియాలో వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఆధారాలు లేని అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాలిగౌరారం ఎస్ఐ బాబు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా వేదికల్లో, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో నిరాధారమైన వార్తలను, వ్యక్తిగత దూషణలను ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అసత్య ఆరోపణలు పోస్ట్ చేసిన వ్యక్తితో పాటు, ఆ వాట్సాప్ గ్రూప్‌ను




**శాలిగౌరారం ఎస్ఐ బాబు**

క్రియేట్ చేసిన వారిపై, గ్రూప్ అడ్మిన్‌లపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని డిజిటల్, పిడిఎఫ్ పేపర్లలో కూడా అసత్య ప్రచారాలు వేదికగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా తమకు న్యాయం జరగలేదనుకుంటే చట్టపరమైన మార్గంలో పోలీసులను ఆశ్రయించాలే తప్ప సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేసి ప్రభుత్వ అధికారులను బెదిరించి లబ్ది పొందాలని చూస్తే సహించబోమన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో చట్టపరమైన చిక్కులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
27 - 09 - 2026

# భైరవునిబండలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ధ్వంసం



ప్రజావారధి/శాలిగౌరారం
శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని గౌడ సంఘం అధ్యక్షుడు ఈదులకంటి యాదయ్య శనివారం శాలిగౌరారం ఎస్ఐ బి.బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భైరవునిబండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న గౌడ కుల సంఘం ఆఫీసు వద్ద 2024 అక్టోబర్ 9న పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈనెల 24న రాత్రి గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారని, జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో ఇండ్ల నుండి, గౌడ సంఘం కార్యాలయం నుండి అనుమతి లేకుండా గోడ దూకి విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారని ఆరోపించారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న కొంతమంది వ్యక్తులు విగ్రహాన్ని ధ్వంసం చేసి ఉంటారన్న అనుమానం కలుగుతుంద న్నారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజావారధి/ఆత్మకూరు(ఎం)
ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామానికి చెందిన డిగ్రీ స్నేహితుడు గడ్డం పాండురంగ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం తోటి స్నేహితులు కుటుంబాన్ని పరామర్శించారు. మోత్కూరు సాయిరాం డిగ్రీ కాలేజీ 2007-09 బ్యాచ్ స్నేహితులు ఈ సందర్భంగా పాండురంగ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంతాపం తెలిపి స్నేహితునికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కట్టెకోల యుగేంధర్, కేమిడి లింగసామి, ఆకుల సైదులు, అశోక్, నవీన్ పాల్గొన్నారు.